తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం
12 ఏప్రిల్ 2024
పేజీలు : 08



పవిత్రమైన రంజాన్ మాసం ముగింపు సందర్భంగా ఈదుల్ ఫితర్ జరుపుకోవడం ద్వారా పవిత్ర రంజాన్ మాసం ముగిసింది. ఈ నెలరోజుల కఠిన ఉపవాసంలో అనుసరించిన సన్మార్గాన్ని యేడాదంతా కొనసాగించాలని మహ్మద్ ప్రవక్త ఆదేశం. ఆ మేరకు అతి పవిత్ర రంజాన్ మాసం ముగిసింది. పవిత్రత అన్నది ప్రతి మతంలోనూ ఉంటుంది. ఆచార వ్యవహారాలు కూడా ఓ క్రమపద్ధతిలో మనిషిని నిలబెడుతాయి. ఇందుకు ముస్లింల ఉపావాసలు సాగించే రంజాన్ ప్రత్యక్ష ఉదాహరణ. ఓ నియమబద్ధమైన జీవితానికి ఇది తార్కారణంగా నిలుస్తుంది. ఇంతటి అల్లాహ్‌తో మన సంబంధాలు మరింత దృఢం చేసుకొనే అవకాశాన్ని రంజాన్ అందించింది.






# అలయ్ బలయ్



## ఉత్సాహంగా రంజాన్ పండగ

- ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు
- హైదరాబాద్ మీరాలం దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు
- నెలరోజుల ఉపవాస దీక్షలకు సెలవు

**హైదరాబాద్, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :**
పవిత్ర రంజాన్ పర్వదినాన్ని దేశవ్యాప్తంగా ముస్లిం సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఢిల్లీ, హైదరాబాద్, తమిళనాడు, మిగితా 2లో





### సమైక్యత భావాన్ని చాటి చెప్పేది
# రంజాన్ పండుగ

- హల్లా ఆశీస్సులు అందరికీ ఉండాలి
- నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి



**కడ్తాల్ ఏప్రిల్ 11(జనంసాక్షి):**
ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో జరుపుకునే ఎంతో పవిత్రమైన పండుగ రంజాన్ అని నాగర్ కర్నూల్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి అన్నారు.ఆమనగల్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్ ఖలీల్ స్వగృహంలో ముస్లిం సోదరులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్ మాసం ఎంతో పవిత్రమైంది.ఈ మాసంలో ముస్లిం సోదరులు పరమ నిష్ఠతో చేసి ఉపవాసం గొప్పది.దీనినే రంజాన్ ఉపవాసం అంటారు.ఆధ్యాత్మిక ఉట్టిపడే ఈ పండుగ,ఈ మాసంలో పవిత్ర గ్రంథం ఖురాన్ చదవటం అల్లాను భక్తి శ్రద్ధలతో ప్రార్థన చేయటం,పేదలకు సహాయ పడటం వంటివి మనకు కనిపిస్తాయి,ముస్లిం సోదర సోదరీమణులకు ఆధ్యాత్మికతను కలిగించే ఈ పవిత్ర మాసం క్రమశిక్షణకు నిదర్శనం అని కొనియాడారు.రంజాన్ మాసంలో నరకం గేట్లు మూసి మిగితా 2లో

# నగదును సీజ్ చేసిన పోలీసులు



**బషీరాబాద్, ఏప్రిల్ 11 (జనం సాక్షి) :**
బషీరాబాద్ మండల పరిధిలోని మైల్వార్ గ్రామం సరిహద్దు చెక్ పోస్టు దగ్గర పోలీసులు నగదును పట్టుకొని సీజ్ చేశారు.ఎస్.ఐ రమేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర సరిహద్దు మైల్వార్ గ్రామం చెక్ పోస్టు దగ్గర గురువారం రోజున పోలీసులు తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో షేర్మాల కు సంబంధించిన వ్యక్తి కలెక్షన్ ఒక లక్ష 15 వేల నాలుగు వందల అరవై రూపాయలు వసూలు చేసుకొని వెళుతుండగా పోలీసులకు పట్టుబడ్డారు.విదులు నిర్వహిస్తున్న హెడ్‌కానిస్టేబుల్ లోక్యానాయక్, కానిస్టేబుల్ రాందాస్ ద్విచక్ర వాహనం కేఏ 32 ఈయు 3297 పటేల్ మనోజ్ కుమార్ కర్ణాటక రాష్ట్రం, షాదీపూర్ గ్రామం వ్యక్తిని తనిఖీ చేసి పట్టుకొని నగదు సీజ్ చేశారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించి యాబై వేల కన్నా ఎక్కువ నగదును తీసుకెళ్లకూడదని ఎలక్షన్ కోడ్ ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు అని ఎస్.ఐ రమేష్ కుమార్ తెలిపారు.

# ఎన్ఎస్‌పి ట్రస్ట్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

- వేడుకలకు హాజరైన రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ శుభ ప్రద్ పటేల్



**తాండూరు ఏప్రిల్ 11(జనంసాక్షి)**
పట్టణంలోని ఎన్.ఎస్.పి ట్రస్ట్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభ ప్రద్ పటేల్ హాజరై.పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సంధర్భంగా శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ సామాజిక సంఘ సంస్కర్త మరియు సమాజంలో బహుజనులకు నిరక్షరాతను చక్కటి దిశ నిర్దేశం చేస్తూ చదువుకుంటేనే భవిష్యత్తు బంగారంలా ఉంటుం దని మరియు బాలిక విద్యకు మొట్టమొదటి పాఠశాల ఏర్పాటు చేసి ప్రోత్సహించినటువంటి వారు మహాత్మా జ్యోతిరావు పూలే అని గుర్తు చేశారు. తన యొక్క సన్మార్గంలో నడిచి సమాజంలో గొప్ప సేవా కార్యక్రమాలు చేపట్టి యువతకు ఒక దిక్సూచిగా మారారన్నారు. బహుజనులం ఐకమత్యంగా ఉండి సమాజ సేవ కార్యక్రమంలో పాలుపంచుకొని రాజకీయంగా కూడా మనమందరం ముందుకు సాగాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.పి ట్రస్ట్ సభ్యులు భాను ప్రకాష్ ,శ్రీశైలం, హరీష్, నరేష్ గౌడ్, విజయ్, చందు, అభిషేక్ , సాయికుమార్, గణేష్, మనోహర్, బిక్షపతి, శ్రీనివాస్, శ్రావణ్, సాయి గణేష్, మహేష్ ,మనోహర్, శేఖర్ మరియు వివిధ కళాశాలల బీసీ జేఏసీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సమైక్యత భావాన్ని చాటి చెప్పేది రంజాన్ పండుగ

వుంటాయని కనుక పేదలకు దాన ధర్మాలు చేయటం ద్వారా పుణ్యం సంప్రాప్తిసుందని ముస్లిం సోదరుల ప్రగాఢ నమ్మకం..అందుకే ఈ పవిత్ర రంజాన్ మాసంలో వీరు నిరుపేదలకు ధన ధర్మాలు చేస్తారు.ప్రార్ధన వలన ఎన్నో ప్రయోజనాలు ఆత్మ జ్ఞానం సిద్ధిస్తుంది.. ఆయా సమయాల్లో ఈ ప్రదానాలు చేయటం ప్రధాన ఆధారం, మానసిక ఆరోగ్యం కలుగుతుంది..నెల రోజుల పాటు జరిగే రంజాన్ మాసం ఒక అపురూపం..ఆధ్యాత్మిక చైతన్యం అందుకే ముస్లిం సోదరులకు ఈ పండుగ అంటే చాల ఇష్టం,అల్లా అందరినీ చల్లగా కాపాడాలని,ఆశీస్సులు అందించాలని వీరి ప్రార్ధనలో కోరుకోవటం విశేషం..పవిత్రమైన గ్రంధం ఖురాన్ చదవటం ఈ మాసం విశేషం అని అన్నారు.ఈ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు హిందువులను కూడా ఆహ్వానిస్తారు.అందరూ ఒక్కటేనన్న భావన వారిది,అలా సమైక్యతా భావం చాటి చెప్పే రంజాన్ పండుగ అంటే అందరికీ ఎంతో ఇష్టం,అని తెలిపారు.ఈ కార్యక్రమంలో తలకొండ పల్లి పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, రవూఫ్, రబ్బాని, రఫీ, ఆమ నగల్ మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, హలీం, ఖలీం, పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్‌బిఓఎల్ సీఈఓ బుయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



**తాండూరు ఏప్రిల్ 11(జనంసాక్షి) :** తాండూరు పట్టణ కేంద్రంలోని స్వగృహం లో ఆర్బిఓఎల్ సిఈఓ సరళ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా సరళా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జన్మదిన సందర్భంగా శు భాకాంక్షలు తెలియజేసిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ జన్మదిన వేడుకలో నాయకులు, మిత్రులు, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే శాంతి,సామరస్యం

### కడ్తాల్ మండలంలో ఘనంగా రంజాన్ ఈదుల్ ఫితర్ పండుగ

**కడ్తాల్ ఏప్రిల్ 11(జనంసాక్షి) :** ఆధ్యాత్మిక చింతనతోనే సమాజంలో శాంతి సామరస్యం నెలకొంటాయని కడ్తాల్ జెడ్పిటిసి దశరథ్ నాయక్,పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ గుప్తా అన్నారు.గురువారం మండల కేంద్రం లోని ఈద్గా వద్ద రంజాన్ పర్వదినం పురస్క రించుకొని ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలను చేశారు.నమాజ్ అనంతరం ఒకరి



కొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లిం మతస్థులకు అత్యంత ముఖ్యమైనది రంజాన్ పండుగ, ముస్లింలు నెలపాటు నియమాలతో కూడిన కఠినమైన ఉపవాస దీక్షలు చేపట్టి ఈ నెలలో వారు అధికంగా దానధర్మాలు చేస్తారని కొనియాడారు.రంజాన్ మాసంలో చేసే దానాలకు అధిక ప్రాముఖ్యత ఉందని ఈ దానాల్లో రెండు రకాలున్నాయనీ జకాత్,ఫిత్రా జకాత్ అంటే ముస్లిం మతస్థులు తమ సాంవత్సరిక ఆదాయం, ధనంలో 2.5 శాతం డబ్బు అవసరమున్న, పేదవారికి సాయం చేయాలనీ ఈ జకాత్‌ను రంజాన్ నెలలో లెక్కగట్టి చెల్లిస్తారని వారు పేర్కొన్నారు.రాజకీయాలకు అతీతంగా దేశంలో హిందువులు ముస్లింలు ఐక్యతతో మెలిగి ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 11(జనం సాక్షి) :** యాచారం మండల పరిధిలో చింతపట్ల గ్రామంలో సిపిఎం శాఖ ఆధ్వర్యంలో జ్యోతిరావు 197వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్ వెస్లీ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం జ్యోతిరావు పూలే అనేక కార్యక్రమాలు చేశారని ఆ మహానుభావుడు నేటి యువతీ యువకులు ఆదర్శంగా తీసుకొని సమాజ మార్పు కోసం ముందుకు రావాలని అన్నారు. జ్యోతిరావు పూలే మొదట తమ భార్యకి చదివి నేర్పించి ఆ తర్వాత దేశంలో ఉన్న బడుగు బలహీన వర్గాల కోసం విద్యాసంస్థలు నిర్మించి అందరికీ నాణ్యమైన విద్య అందించడం లక్ష్యంగా పనిచేశారు అదేవిధంగా అనేక సామాజిక కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు . మహిళలందరికీ విద్య రావడానికి ముఖ్యమైన పాత్ర జ్యోతిరావు పూలే అని అన్నారు అదేవిధంగా దళితుల పైన దాడులు అరికట్టలను బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అదేవిధంగా దేశంలో పార్లమెంట్



ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా ప్రజలందరూ బిజెపిని ఓడించాలని రాజ్యాంగాన్ని మార్చడం కోసం బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుంది కాబట్టి రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, మండల కార్యవర్గ సభ్యులు ఆలంపల్లి జంగయ్య, చందు నాయక్, మండల కమిటీ సభ్యులు పి వెంకటయ్య ,శాఖా కార్యదర్శి ఎం రమేష్, పార్టీ సభ్యుడు అర్చన నరసింహ, సిహెచ్ సత్యం, జె శేఖర్, కె రమేష్, మస్కు గణేష్ పాల్గొన్నారు

### రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న

# పాలకులపై పోరాటాలకు సిద్ధం కావాలి

- రైతు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధరలు కల్పించాలి
- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్



**కొడంగల్ ఏప్రిల్11(జనం సాక్షి):** దేశవ్యాప్తంగా రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకులపై పోరాటా లకు సిద్ధం కావాలని వికారాబాద్ జిల్లా రైతు సంఘం (ఏఐకేఎస్) జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం కొడంగల్ అంబేద్కర్ కూడలిలో రైతు సంఘం (ఏఐకేఎస్) 88వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1929లో బీహార్ రాష్ట్రంలో జమీందార్ దాడులకు వ్యతిరేకంగా రైతుల హక్కుల కోసం ఆ రాష్ట్ర రైతులంతా సంఘటితంగా పోరాడుతున్న క్రమంలో దేశవ్యాప్తంగా ఉన్న రైతుల సమస్యలపై ఉద్యమాలు కొనసాగించడానికి 1936 ఏప్రిల్ 11న లక్నో నగరంలో అఖిల భారత కిసాన్ సభ పేరుతో రైతు సంఘం ఆవిర్భవించిందని తెలిపారు. వేదికలపై రైతే రాజు అని, రైతే దేశానికి వెన్నుముకని ప్రగల్బాలు పలుకుతున్న పాలకులు రైతుల సమస్యలు పరిష్కరించడం లో గిట్టుబాటు ధర, నాణ్యమైన విత్తనాలు పురుగుమందులు అందించడంలో విఫలం చెందారని విమర్శించారు. దేశవ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి పంటకు మద్దతు ధర కల్పించే విధంగా పాలకులు చర్యలు చేపట్టాలని, భూగర్భ జలాలు ఎండి వరి మొత్తం పాడైపోయిందని నాణ్యమైన సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై రానున్న రోజుల్లో పోరాటాలకు రైతులంతా సంసిద్ధం కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బాబ్యా నాయక్, భీమేష్, లక్ష్మీనారాయణ, గణేష్ రాథోడ్, అనిల్, సంతోష్, రాజు, రాంజీ, తదితరులు పాల్గొన్నారు.

# అలయ్ బలయ్

కర్ణాటక, ఉత్తరప్రదేశ్, గుజరాత్ సహా పలు రాష్ట్రాల్లో ఉదయం నుంచే రంజాన్ సందడి కనిపించింది. ముస్లిం సోదరులు ఉదయం నుంచి ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. చిన్నా పెద్దా తేడాలేకుండా ఒకరికొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లింల ప్రార్థనలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా స్థానిక పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పలు చోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే రంజాన్ పండుగ వేడుకలు భాగ్యనగరంలో ఘనంగా నిర్వహించు కున్నారు. రంజాన్‌ను పురస్కరించుకుని చార్మినార్ మక్కా మసీదు వద్ద ముస్లిం సోదరులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. పండుగ నేపథ్యంలో ఎలాంటి ఆటంకాలు జరుగకుండా చార్మినార్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు పటిష్ట భద్రతా చర్యలు ఏర్పాటు చేశారు. చార్మినార్ వద్ద 200 మంది లా అండ్ ఆర్డర్, టాస్క్ ఫోర్స్ పోలీసులు భద్రతా విధుల్లో ఉన్నారు. చార్మినార్ పరిసరాలో ట్రాఫిక్ ఆంక్షలు, పలు ప్రాంతాల్లో ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు. అటు మిరాలం ఈద్గాలో సామూహిక ప్రార్థనలు చేపట్టారు. పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. అంతకు ముందు ఉదయం హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి మిరాలం ఈద్గా కు చేరుకుని.. అక్కడి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. 10:30 గంటలకు ప్రార్థనలు ముగియనున్నాయి. బాంబ్ అండ్ డాగ్ స్క్వాడ్‌తో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. మరోవైపు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లో పలు చోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ముస్లిం సోదరుల ప్రార్థనల నేపథ్యంలో మీరాలంమండి ఈద్గా, మాసబ్‌ట్యాంక్ హాకీ గ్రౌండ్ పరిసరాల్లో ఉదయం 8 గంటల నుంచి 11:30 ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉండనున్నాయి. పురానాపూల్, కామాటిపురా, కిషన్‌బాగ్ వైపు నుంచి ఈద్గా వైపునకు వచ్చే వాహనాలను బహదూర్‌పురా క్రాస్‌రోడ్స్ వరకే అనుమతి ఇచ్చారు. ప్రార్థనలకు వచ్చే వారి వాహనాలను జూపార్క్ ఓపెన్ ప్లేస్‌లో పార్కింగ్ చేసుకోవాలని పోలీసులు సూచించారు. శివరాంపల్లి, దానమ్మహట్స్ వైపునకు వచ్చే వాహనాలను దానమ్మహట్స్ క్రాస్‌రోడ్స్ వైపు వరకే వాహనాలకు అనుమతి ఇచ్చారు. వీరికి మోడరన్ సా మిల్, మీరాలం ఫిల్టర్ బెడ్, సూఫీ కార్స్ వద్ద పార్కింగ్ స్థలం కేటాయించారు. కాలాపత్తర్ వైపు నుంచి వచ్చే వాహనాలను మోచీ కాలనీ, బహదూర్‌పురా, శంషీర్‌గంజ్, నవాబ్ సాహెబ్‌కుంట వైపుకు మళ్లించనున్నారు. ప్రార్థనలకు వచ్చే వారికి భయ్యా పార్కింగ్, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకులో స్థలం కేటాయించారు. పురానాపూల్ నుంచి బహదూర్‌పురా వైపునకు వెళ్లే బస్సులను జియాగూడ వైపునకు మళ్లిస్తూ పోలీసులు ఆంక్షలు విధించారు.

## కోడంగల్‌లో ఘనంగా పవిత్ర రంజాన్ వేడుకలు



**కోడంగల్ :** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేసిన ముస్లింలు దీక్షలు విరమించి రంజాన్ పర్వదినాన్ని అత్యంత వైభవంగా జరుపుకున్నారు. నియోజకవర్గంలోని కోడంగల్, దౌల్తాబాద్, బోంరాస్ పేట్ మండలాల్లో అత్యంత పవిత్రంగా జరుపుకున్నారు. ఈ రంజాన్ వేడుకల్లో ప్రజా ప్రతినిధులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ ముస్లిం సోదరులను ప్రతి ఒక్కరిని కలిసి అలాయి భళాయి చేసుకొని ఆప్యాయంగా పలకరించారు. పట్టణంలోని జామియా మసీదుల్లో నమాజులు చేసి ముస్లింలు రంజాన్ వేళ ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.

## ముస్లీంల పవిత్ర పండుగ రంజాన్



**మొయినాబాద్ :** ముస్లీం సోదరులకు పవిత్రమైన పండుగ రంజాన్ అని నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు నిర్వహించి ఆనందోత్సవాల మధ్య కులమతాలకు అతీతంగా జరుపుకునే ఎమ్మెల్యే కాల యాదయ్య పండుగ పవిత్రమైందని సర్ధార్నగర్ మార్కెట్ కమిటి మాజీ వైస్చేర్మన్ దారెడ్డి వెంకట్రెడ్డి, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు గోడుగు యాదయ్యలు పేర్కొన్నారు. మొయినాబాద్ సర్పంచ్ మాజీ సర్పంచ్ కరీమా బేగం మై బాయ్. కేతిరెడ్డిపల్లి గ్రామంలో సర్దార్నగర్ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ వెంకట్రెడ్డి, జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు గోడుగు యాదయ్య, ఎంపీటీసీ అర్చనయాదయ్య ముస్లీం సోదరులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ముస్లింలు కులమతాలకు అతీతంగా అందరు కలుసు కున్నారు. హింధువులతో ముస్లీం సోదరులు ఎంతో ఆప్యాయంగా రంజాన్ వేల ఒకరి నొకరు కలుసుకుంటూ స్వీట్లు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సిద్ధయ్య, శివారెడ్డి, గోటికే ఆంజనేయులుముదిరాజ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## కొడంగల్ లో ఎడ్ల బండ లాగుడు పోటీలు



**కొడంగల్ ఏప్రిల్11(జనం సాక్షి) :** కొడంగల్ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని గురువారం రోజు ఎడ్ల బండ లాగుడు పోటీలు నిర్వహించారు. మొత్తము 30 జతల ఎడ్లు పాల్గొన్నాయి.మొదటి బహుమతి కొడంగల్ దండ్ల బీములు కు 25 తులాల వెండి కడియాలు డిఎంహెచ్ఓ డాక్టర్ రవీంద్ర యాదవ్, రెండవ బహుమతి 15 తులాల వెండి కడేలు కొడంగల్ బొంబాయి కురుమయ్య, కొడంగల్ ఎంపీపీ ముద్దప్ప దేశ్ ముఖ్, మూడవ బహుమతి 10 తులాల వెండి కడియాలు మద్దూరు వెంకటప్ప కు కౌన్సిలర్ శంకర్ నాయక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు

# లౌకికవాదానికి, మత సామరస్యానికి ప్రతీక రంజాన్

- **మహేశ్వరం నియోజకవర్గ ముస్లిం సోదరులకు ఈదుల్ ఫితర్ శుభాకాంక్షలు**

**మహేశ్వరం,ఏప్రిల్11 (జనం సాక్షి) :**
పవిత్ర రంజాన్ మాసం ముగింపు సందర్భంగా ఈద్-ఉల్-ఫితర్‌ను పురస్కరించుకుని ముస్లిం సమాజానికి తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు "చిక్కిరి శ్రీకాంత్"" శుభాకాంక్షలు తెలిపారు. ఖురాన్ బోధనల ప్రభావం సమాజంపై ఎంతగానో ఉంటుందని, రంజాన్ మాసంలో చేపట్టిన ఉపవాస దీక్షలు స్వియ క్రమశిక్షణ, జీవితంపట్ల సానకూల దృక్పథాన్ని కలిగిస్తాయన్నారు. సహనం, పరోపకారం, త్యాగం వంటి మానవీయ విలువలు రంజాన్ మాసం పెంపొందిస్తుందని పేర్కొన్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలో ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను ఆనందంగా జరుపుకొని అల్లా దీవెనలు అందుకోవాలని ఆకాంక్షించారు. అన్ని సేవలకు మించి మానవసేవ అత్యున్నమైనదని చాటి చెప్పే రంజాన్... లౌకికవాదానికి, మత సామరస్యానికి ప్రతీక అన్నారు. పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దానధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ఈ సందర్భంగా గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని, ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్నదని పేర్కొన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రజలంతా కలిసిమెలిసి సుఖసంతోషాలతో జీవించేలా అల్లా ఆశీర్వాదాలు ఉండాలని తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా చిక్కిరి శ్రీకాంత్‌ఉపాధ్యక్షులు ప్రార్థించారు..

### హ్యాపీ హెూమ్స్ గ్రౌండ్లో రంజాన్ ప్రార్థనలు



**రాజేంద్రనగర్ :** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని గురువారం రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు సయ్యద్ ముజమిల్ అహ్మద్ ఆధ్వర్యంలో హ్యాపీ హెూమ్స్ గ్రౌండ్లో ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనల అనంతరం కాలనీ సభ్యులను ఆలింగనం చేసుకొని ఆయన రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు సయ్యద్ తపజుల్ అహ్మద్, మహ్మద్ జుబేర్, సయ్యద్ అబ్జల్ అహ్మద్, మహమ్మద్ షోయబ్, సయ్యద్ ఫురాన్, సయ్యద్ ఫయ్జాన్ పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు...

### భక్తి శ్రద్ధలతో ముస్లింల ప్రార్థనలు



**జవహర్ నగర్ :** మున్సిపల్ కార్పొరేషన్‌లోని వివిధ డివిజన్ లలో రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముస్లింలు మసీదులకు వెళ్లి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. చిన్నాపెద్దలు పరస్పరం ఆలింగనం చేసుకుని పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. జవహర్ నగర్ వెంకటేశ్వర కాలనీ లోని పాత ఈద్గా,అంబేద్కర్ నగర్ ఈద్గా, అరుంధతి నగర్, మల్కారం, ఫరానగర్, వికలాంగుల కాలనీ ఈద్గాలలో మసీదులలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈద్గాలు మసీదులు భక్తులతో కిటకిటలాడయి,ప్రార్థన లలో పాల్గొన్నా,జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శి ఏం డి పాషా మియా, టీ, కాలేషా, ముస్లింలు పాల్గొన్నారు.
రంజాన్ పర్వదినం మత సహనం, సామరస్యానికి ప్రతీక.

### రంజాన్ ప్రజల్లో ఆనందోత్సాహాలు నింపాలి:ఎస్ నారాయణ్‌రెడ్డి



**తాండూరు :**
రంజాన్ పర్వదినం మత సహనం, సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని ఎస్ నారాయణ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా పెద్దేముల్ మండలం మంబాపూర్ లోని ఎస్ నారాయన్ రెడ్డి స్వగృహం లో ముస్లిం సోదరులందరికీ రంజాన్ పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంబాపూర్ గ్రామ మైనార్టీ నాయకులు కచే గౌస్,వజీర్, మక్సుద్ ,ఎండీ మెఫూస్, మోజోద్దీన్, ఫహీం,గౌస్, సజ్జత్, ఇబ్రహీం, సద్దాం, ఖలీల్,వహీద్, తదితరులు ఉన్నారు.



## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు. సీనియర్ నాయకులు నిరటి రాజు

**శంషాబాద్, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :** శంషాద్ మండల పరిధిలోని నర్ఖూడ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరటి రాజుముదిరాజ్ ముస్లిం సోదరులను కలిసి రంజాన్ పండుగ శుభాకాంక్షలను తెలిపారు. నిరటి రాజు మాట్లాడుతూ ఈ రోజు పవిత్ర ఖురాన్ ను చదువుతూ ప్రార్థనలు చేస్తారు. ఈద్-ఉల్-ఫితర్ పండుగ పవిత్ర రంజాన్ పండగ జరుపుకుంటారు. రంజాన్ మాసంలో చేసిన కఠిన ఉపవాస దీక్షలు ఈద్-ఉల్- ఫితర్ పండుకుతో ముగింపు వచ్చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ బుర్కుంట సతీష్, డైరెక్టర్ హీరేకార్ శివాజీ , పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శేఖర్ ముదిరాజ్, పార్టీ సీనియర్ నాయకులు యాదగిరి గౌడ్, ముఖీద్ పటేల్, జాఫర్ భాయ్, గౌస్ భాయ్, ఖాజా భాయ్, కృష్ణ ముదిరాజ్, విశ్వనాథం, శ్రీనివాస్, అశోక్ ముదిరాజ్, వెంకటయ్య, లింగం బిక్షపతి, పర్వతం ప్రభు, కే రక్షిత్ గౌడ్, చౌట మహేష్, బి కిష్టయ్య, ఎన్ జంగయ్య, లింగం శ్రీశైలం,బిఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మెన్ సుస్మారెడ్డి



**శంషాబాద్ :** రంజాన్ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ సుష్మా రెడ్డి ముస్లిం సోదరులను కలిసి పవిత్ర పర్వదినం రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసమని, ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా ఈ నెలను భావిస్తారని చెప్పారు. దివ్య ఖురాన్ గ్రంథం ఈ మాసంలోనే ఆవిర్భవించింద`న్నారు. నెల రోజుల పాటు ముస్లింలు భక్తి శ్రద్ధలతో ఉపవాసాలు చేసుకున్నారు. రంజాన్ పండగను ప్రతీ ఒక్క ముస్లిం ఆనందంగా, సంతోషంగా జరుపుకోవాలని శంషాబాద్ మున్సిపల్ చైర్మెన్ సుష్మా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గణేష్ గుప్తా, మున్సిపల్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, ,సీనియర్ నాయకులు అంజాద్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్" పవిత్రమైంది"



**దోమ:** అత్యంత పవిత్రమైన పండుగ "రంజాన్" అని దోమ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె రాజిరెడ్డి అన్నారు. రంజాన్ సందర్భంగా దోమ మండల కేంద్రంలో మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య, మాజీ ఎంపిపి రాజగోపాల్ చారి, తెరాస పార్టీ అధ్యక్షుడు గోపాల్ గౌడ్, లతో కలిసి ముస్లిం సోదరులకు శుభాకంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఉప వాస దిక్షలతో నెల రోజుల పాటు నియమాలతో ముస్లిం సోదరులు పవిత్రంగా పాటిస్తారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ ఖాజా పాషా, బుచయ, డప్పు రమేష్, అనంతయ్య, తదితరుల పాల్గోన్నారు

### రంజాన్ ఉపవాసాలు కల్మశాన్ని దూరం చేస్తాయి



**శామీర్ పేట్ :** గురువారం శామీర్ పేట్ ఈద్ఘాలో రంజాన్ పండుగ సంద ర్భంగా ముస్లిం సోదరులు ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా అందరునిష్ఠ నియమాలతో ఉపవాసాలు ఉన్నారని,అదే తరహాలో మానవత్వపు విలువలను కాపాడాలని, మత పెద్దలు కోరారు. అల్లాహ్ కృప అందరికి కలుగాలని వారు ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ సేవా దళం రాష్ట్ర కార్యదర్శి బిఆర్ఎస్ జిల్లా నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు.. రంజాన్ మాసం ఓపిక, సహనాన్ని కలిగిస్తుందని, ఉపవాసాలతో పుణ్యఫలంతో పాటు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని అన్నారు. అఫ్జల్ ఖాన్ తో పాటు మసీదు సదర్ యూసుఫ్, నాయకులు మహ్మద్ ముజీబుద్దీన్, మతీన్, చాంద్ పాషా, షఫీయోద్దీన్, నజమ్, మహ్మద్ ఇర్ఫాన్,ఉమ్మర్ , సమీయోద్దీన్,నిసార్ అహ్మద్ ఖాన్, ఇస్మాయిల్ ఖాన్ అహ్మద్ పాషా, ఇలియాస్, అజ్మత్, ఉబేద్,నాసర్ అలీ,ఆజం, ఫారూఖ్, నాయకులు మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్ పాల్గొన్నారు.



## తాండూరులో శాంతియుత వాతావరణాన్ని అన్నదమ్ముల్లా కొనసాగిద్దాం

- **గతంలో మైనారిటీల అభివృద్ధికి ఎంతో కృషి చేశాం**
- **మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి**

**తాండూరు :** శాంతియుత వాతావరణాన్ని అన్నదమ్ముల్లా కొనసాగిద్దా మని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. గురువారం రంజా న్ పర్వదినం సందర్భంగా తాండూరులోని చెంగేష్ పూర్ రోడ్ ఈద్గాలో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించా రు. అనంతరం పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ ఈద్గాల అభివృద్ధితో పాటు మౌలిక సదుపాయాలకు నిధులు మంజూరు చేశామని గుర్తు చేశారు.క్రమ శిక్షణ. దాత్రుత్వం.. ధార్మిక చింతనల కలయికే రంజాన్ అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని పట్టణంలోని పలువురు ముస్లిం సోదరుల ఇంటికి వెళ్లి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

### ముస్లిం సోదర సోదరీమణులకు

## రంజాన్ పండుగ శుభాకాంక్షలు

**రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహా రెడ్డి**



**మహేశ్వరం, ఏప్రిల్ 11 (జనం సాక్షి) :**
రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహా రెడ్డి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను రాజేందర్ నగర్ నియోజకవర్గంలోని సులేమాన్ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ ఇస్మాయిల్ ఇంటికి ముఖ్యఅతిథిగా విచ్చేసినరు, అనంతరం చల్లా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ ముస్లింలందరూ ఆనందంగా జరుపుకొని అల్లా దీవెనలను అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు.
ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమములో టిపిసిసి ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేటర్ సిద్దాల మౌనిక శ్రీశైలం,జిల్లా వైస్ ప్రెసిడెంట్ కృష్ణ,శంషాబాద్ మండల ప్రెసిడెంట్ శేఖర్ యాదవ్, సులేమాన్ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ ఇస్మాయిల్,మైలార్దేవపల్లి ధనుంజయ్, విజయ రెడ్డి, సుభాష్ రెడ్డి పాల్గొన్నారు

# ఎనిమిదో అంతస్తు పైనుండి దూకి ఆత్మహత్య

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 11(జనంసాక్షి) :** అపార్ట్మెంట్లో అద్దెకు ఫ్లాట్ల్ కావాలని ఎనిమిదవ అంతస్తు పై నుండి కిందికి దూకి ప్రాణాలు విడిచాడు. ఈ విషాద సంఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్స్పెక్టర్ వెంకటరమణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఉప్పర్పల్లి ఎల్లమ్మ దేవాలయం వద్ద అద్దెకు ఉంటున్న దేవీదాస్ ఆగర్వాల్(60) గత కొంత కాలంగా కుటుంబ కలహాలు మొదలైయ్యాయి. దీంతో ఆయన గురువారం సాయంత్రం మనస్తాపం చెంది ఉప్పర్పల్లి చౌరస్తాలో ఉన్న హ్యాపిహోమ్స్ ఫార్చ్యూన్ అపార్ట్మెంట్ లో ఫ్లాట్ అద్దెకు కావాలని వెళ్లాడు. అక్కడ సెక్యూరిటి గార్డు అతనికి ఎనిమిదవ అంతస్తులో ఫ్లాట్ చూపిస్తుండగా దేవీదాస్ అక్కడి నుంచి కిందకు దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఉస్మానియా మార్చుదకి తరలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆన్‌లైన్ గేమ్‌లో డబ్బులు హాంఫట్..

### చోరీ జరిగిందని యువతి డ్రామా

**రాజేంద్రనగర్, ఎప్రిల్ 11(జనం సాక్షి) :** ఆన్లైన్లో గేమ్‌లో రూ. 25 వేలు పోగొట్టుకొని ఇంట్లో దొంగలు చొరబడ్డారని డ్రామా ఆడిన రాజేంద్రనగర్ లోని ఎర్రబోడ కాలనీకి చెందిన శ్రీవాణి అనే యువతి. ఈ విషయంపై మీడియాకు, పోలీసుల కూడా నమ్మే విధంగా ఆమె చానళ్లకు తన ఇంట్లో చోరీ జరిగిన విషయాన్ని వెల్లడించింది. ఈ విషయంపై రాజేంద్రనగర్ ఇన్స్పెక్టర్ బి. నాగేంద్రబాబు మాట్లాడుతూ తాము చేపట్టిన విచారణలో ఎర్రబడకు చెందిన శ్రీవాణి బెట్టింగ్ లో రూ. 25వేలు పోగొట్టుకొని ఇంట్లో వాళ్ళను నమ్మించే విధంగా డ్రామాకు తెరలేపిందని పలు మీడియా లో అప్పటికే ప్రసారమైన వార్తలను వైరల్ చేయొద్దని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 11 (జనం సాక్షి) :** అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడని రాజేంద్రనగర్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జ్యోతి రావు పూలే కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పీఅండ్‌టీ కాలనీలో మాజీ మేయర్ రంజాన్ శుభాకాంక్షలు



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :** రంజాన్ సందర్భంగా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నర్సారెడ్డి కాలనీ లోని మస్జిద్ ప్రాంగణంలో మాజీ మేయర్ మహేందర్ గౌడ్ , సీనియర్ నాయకుడు పాపయ్య యాదవ్ లు ముస్లిం మత పెద్దలను, కాలనీ సభ్యులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉస్మాన్, కాలనీవాసులు పాల్గొన్నారు.



## ఆధునిక యుగ వైతాళికుడు మహాత్మ జ్యోతిరావు పూలే

### జన జ్ఞాన వేదిక అధ్యక్షుడు శ్రీనివాస్

### జెవివి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలేజయంతి వేడుకలు

**కీసర (జనంసాక్షి) :** మహాత్మ జ్యోతిరావు పూలే సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడు అని, అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడని, ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేసి అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేసిన గొప్ప మానవతావాది అని, తన భార్య సావిత్రిబాయి పూలే సహకారంతో భారతదేశంలో మహిళా విద్యకు మారదర్శకులుగా నిలిచారని జన విజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి కార్యక్రమాన్ని మేడ్చల్ జిల్లా కార్యాలయం కుషాయిగూడలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జన విజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా అధ్యక్షులు టి శ్రీనివాస్, సమతా విభాగం కన్వీనర్ సబిత రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి వ్యక్తులుగా భార్యాభర్తలు ఇరువురు నిల్చారని, పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు శివ శంకర్ రెడ్డి, దుర్గాచారి, శివప్రసాద్, దినేష్, బ్రహ్మారెడ్డి, పి. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## జ్యోతిరావు పూలే ఆశయాలు కొనసాగిద్దాం

### ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బేగరి రాజు

**మొయినాబాద్, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :** మొయినాబాద్ మండల కేంద్రంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు, అసైన్డ్ భూముల సమితి రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శ్రీనివాస్ మైనబాత్ మహనీయుల ఉత్సవాల కమిటీ వైస్ చైర్మన్ కిరణ్ అడ్వకేట్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పానగారి యాదగిరి ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కోడి జుట్టు శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారుడు కుమ్మరి రమేష్, మహనీయుల ఉత్సవాల కమిటీ కార్యదర్శి ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు బంటు శివ,డప్పు ప్రశాంత్, కమ్మర్ శ్రీనివాస్ చారి, పుల్ల గళ్ళ సురేష్ పాల్గొన్నారు.

## యాచారం మండల వ్యాప్తంగా ఘనంగా రంజాన్ వేడుకలు

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :** ముస్లిం సోదరులు రంజాన్ పండుగను యాచారం మండల వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నల్లవెల్లి లో మాజీ ఎంపిటిసి గులాం సందాని కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గులాం అక్బర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో సీఐ శంకర్ కుమార్ ఎస్సై వెంకట్ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సోదరులకు పవిత్రమైన ఉపవాసాలతో గడిపి రంజాన్ నెల ముగింపు సందర్భంగా జరుపుకునే పండుగ రంజాన్ అన్నారు. వేడుకల్లో ఆ గ్రామాల ముస్లిం సోదరులు ఎండి సాబీర్, ఎండి షమీం, కాంగ్రెస్ నాయకులు వరికుప్పల సుధాకర్, తిరుమలేష్, మాజీ సర్పంచ్ కాలే సంతోష మల్లేష్, రాజేందర్ నాయక్, శివలింగంచారి తదితరులు పాల్గొన్నారు.



## పూలే ఆశయ సాధన దిశగా సంక్షేమ కార్యక్రమాలు

### గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి



**హైదరాబాద్ (జనంసాక్షి) :** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా తార్నాక డివిజన్ లోని లాలాపేట్ ఇసుక బావి వద్ద జ్యోతి రావు పూలే విగ్రహానికి, టీటీయుసీ కార్మిక విభాగ అధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మోతె శోభన్ రెడ్డితో కలిసి గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి పూలమలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి పూలే చేసిన సేవలు త్యాగాలను డిప్యూటీ మేయర్ స్మరించుకున్నారు. దళిత, గిరిజన, బహుజన వర్గాల అభ్యున్నతి ధ్యేయంగా జ్యోతిరావు పూలే ఎన్నో ఏళ్ల క్రితమే కార్యాచరణ చేపట్టారని, పూలే ఆశయాలను నెరవేర్చే దిశగా ముందుగా ప్రగతి భవన్ కు జ్యోతి రావు పూలే భవన్ గా మార్చి తెలంగాణ ప్రభుత్వం పూలేకు గొప్ప గౌరవం ఇచ్చింది. జ్యోతిరావు పూలే అందించిన స్ఫూర్తితో 'వికాసమే వివక్షకు విరుగుడు' అనే విధానాన్ని అనుసరిస్తూ తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం పాటుపడుతుందని డిప్యూటీ మేయర్ తెలిపారు. గతంలోనే తార్నాక నుండి ఈసీఐల్ వరకు రహదారి జ్యోతిరావు పూలే మార్గ్ గా నామకరణం చేసేందుకు ఉత్తరులు ప్రవేశపెట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రేమ్ లాల్, రామ్ లాల్, మహేష్ , ప్రవీణ్ లాల్ , కిషోర్ యాదవ్, రవి, హరినాథ్, శ్రీను, నిటీకర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## పూలే ఆశయ సాధన కోసం కృషి

**చేవెళ్ల, ఏప్రిల్ 11 (జనంసాక్షి)** మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బేగరి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి మహేష్ అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా గురువారం చేవెళ్లలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సమాజలో కులవివక్ష, అసమానతల నిర్మూలనకు పూలే ఎనలేని కృషి చేశారని, భారతదేశంలో ప్రముఖ సంఘ సంస్కర్తలలో ఒకరిగా గుర్తింపు పొందారన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి జ్యోతిరావు పూలే ఎంతో కృషి చేశారని కొనియాడారు. మహనీయులను సేవలు నేటి తరంతోపాటు, రాబోయే తరానికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. మహనీయుల అడుగుజాడల్లో యువత నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర కర పత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు మల్లెపల్లి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు గణేష్ తదితరులు ఉన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే సేవలు మరువలేనివి

### ఈగ శ్వేతా రాజు ముదిరాజ్ ఆర్‌జికెలో ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు



**కీసర, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :** పేదప్రజల ఆశాజ్యోతి మహాత్మాజ్యోతిబా ఫూలే సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ఈగ శ్వేతా ముదిరాజు అన్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికై వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త, మానవతావాది మహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతి ఉత్సవాలని దమ్మాయిగూడ మున్సిపాలిటీ రాజీవ్ గృహకల్ప కాలనీలో ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిబాపూలే మహిళా సాధికారత కోసం, వారి విద్యా హక్కుల కోసం ఎంతో పోరాటం చేశారు,.సామాజిక వర్గాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. సమాజంలో లింగ వివక్ష లేకుండా అందరూ సమానమే అని ఈ ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. బాల్య వివాహాలను, జోగిని వ్యవస్థను రూపు మాపడం లో కీలక పాత్ర పోషించారు. ప్రజల్లో అజ్ఞానం, మూఢనమ్మకాలు బలంగా ప్రభవిల్లుతున్న రోజులవి. కనక ముఖ్యంగా ప్రజల్లో అవగాహన, చైతన్యం తీసుకురావాలంటే చదువు ఒక్కటే మార్గం అని వారు నమ్మారు. కనుక వారి భార్య అయినా సావిత్రిబాయి పూలేకు చదువు నేర్పించి ఆమె చేత మహిళలకు చదువులు నేర్పించారు. ఎన్నో పాఠశాలలు సొంత డబ్బుతో నిర్మించి ఉచితంగా చదువులు చెప్పించారు వారు అన్ని వారి సేవలను గుర్తించుకున్నారు. ఈగ శ్వేత రాజు ముదిరాజు మాట్లాడుతూ.. అంబేద్కర్ జయంతి లోపు అంబేద్కర్ విగ్రహం పక్కన పూలే విగ్రహం నిర్మించడానికి తాము సహకరిస్తామని, విగ్రహం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. నర్మద పరుశు రామ్ మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిబా పూలే,అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ జి కే కాలనీ ముదిరాజు సంఘం అధ్యక్షులు ఈగ రాజు ముదిరాజు, ప్రధాన కార్యదర్శి వి.సురేష్ ముదిరాజు, ఉపాధ్యక్షులు రాములు, మహేందర్ ముదిరాజ్ ,ముదిరాజ్ సంఘం యువకులు, దమ్మాయిగూడ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ఈగ శ్వేత ముదిరాజు, నర్మద పరుశురాం మాల సంఘం అధ్యక్షులు , ప్రధాన కార్యదర్శి సాయిబాబా కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు ఫూలే..

**చేవెళ్ల, ఏప్రిల్ 11 (జనంసాక్షి)** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు ఫూలే అని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్యాంపేయిన్ కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం అన్నారు. గురువారం నాడు చేవెళ్ల పట్టణ కేంద్రంలో మహాత్మా జ్యోతేబాపులే 197వ జయంతిని పురస్కరించుకుని అయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, టీపీసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, చేవెళ్ల ఎంపీటీసీ గుండాల రాములు, మాజీ జిల్లా సర్పంచ్ ల అధ్యక్షులు మధుసూదన్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పడాల రాములు, చేవెళ్ల ఉపసర్పంచ్ గంగి యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కురువ పాండు యాదవ్ పాల్గొన్నారు.

## ఘనంగా పవిత్ర రంజాన్ వేడుకలు



### రంజాన్ ఈద్ వేడుకల్లో పాల్గొన్న సీఎల్ శ్రీనివాస్ యాదవ్

**కడ్తాల్ ఏప్రిల్ 11(జనంసాక్షి):** ముస్లిం మతస్తులు ఎంతో పవిత్రంగా నెల రోజులపాటు ఉపవాస దీక్షలు ఉండి హల్లాను స్మరించుకుంటూ అత్యంత పవిత్రమైన రంజాన్ పండుగ నిర్వహిస్తారని తలకొండపల్లి మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు.తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో ఈద్ దర్గా వద్ద రంజాన్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో సిఎల్ శ్రీనివాస్ యాదవ్ హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో హాలింగణం చేసుకొని రంజాన్ పర్వదిన సందర్భంగా ప్రతి ఒక్కరు సేవా భావంతో మెలగాలని ఆయన కోరారు.ఈ రంజాన్ పురస్కరించుకొని అ హాల్లా ఆశీస్సులు ప్రజలందరి మీద ఉండాలని ఈద్గాలో ప్రత్యేక నమాజ్ పార్థనలు చేసారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ముజీబుర్ రహ్మాన్,మాజీ ఉప్ప సర్పంచ్ అజీజ్,ముస్లిం మత పెద్దలు ఇమామ్ అబ్దుల్ కరీం,మహమ్మద్ ఇంతియాజ్,ముస్లిం పెద్దలు, అబ్దుల్ ఖయ్యూం,గులాం హుస్సేన్, మహమూద్,సందాని,గౌస్,మన్నన్,సలీం,సయ్యద్, దస్తగీర్, షఫీ, నయుం, కరీమ్, అహమద్,ఆరిఫ్,అలీమ్,హాయుం,సుల్తాన్,అఖిల్, రఫీ తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ వేడుకల్లో నేతలు

**చేవెళ్ల, ఏప్రిల్ 11 (జనంసాక్షి)** పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని గురువారం చేవెళ్లలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చేవెళ్లలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు చేసి ఒకరికొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. రంజాన్ పండుగ సందర్భంగా చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బండారీ ఆగి రెడ్డి, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు సున్నపు వసంతం, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, గంగి యాదయ్య, ఈద్గాలో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పండుగలు సోదర భావంతో జరుపుకోవాలని సూచించారు. కులమతాలకతీతంగా పండుగలు జరుపుకోవాలని వారు తెలిపారు. పండుగలతో స్నేహ సంబంధాలు మెరుగు పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో హాజి, నసీర్, ఖదీర్, అక్బర్, ఖాజా పాషా, హైమద్, పొట్ట రామకృష్ణ, కొజ్జంకి వెంకటయ్య, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## అక్షర జ్యోతులు వెలిగించిన మహాత్మా జ్యోతిరావు పూలే

### జ్యోతిరావు పూలే జీవితం అందరికీ ఆదర్శం



**కడ్తాల్ ఏప్రిల్ 11(జనంసాక్షి):** అగ్రహారంలో బందీగా ఉన్న అక్షరాన్ని మన దరికి చేర్చి అణగారిన వర్గాల జీవితాల్లో అక్షర జ్యోతులు వెలిగించిన మహనీయుడు సాంఘిక విప్లవ మూర్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని జెడ్పిటిసి దశరథ నాయక్ పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు.గురువారం మహాత్మ జ్యోతి రావు పూలే 198వ జయంతి వేడుకలను కడ్తాల్ మండల పరిధిలోని సరికొండ గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పిటిసి దశరథ నాయక్,పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ హాజరై జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.జ్యోతిరావు పూలే సంఘ నాయకుల ఆధ్వర్యంలో విగ్రహ ఏర్పాటుకు తమ వంతు సహకారంగా జరుపుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ తరపున దశరథ్ నాయక్ 10 వేలు,గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ తరపున,5 వేలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజాన్ని మార్చాలనే ఆశయంతో అణగారిన వర్గాల జీవితాల్లో అక్షర జ్యోతులు వెలిగించిన మహనీయుడు,గులాంగిరితో కుల కుట్రల గుట్టును రట్టుచేసి,మనువాదాన్ని మట్టుచేసి,మనవాదానికి బాటలు వేసిన తాత్వికుడు,సనాతన,ఛాందస,మత,సాంఘీక మూఢ, దూరచారాల నిర్మూలనకై ఉద్యమిస్తూ సమానత్వానికి బాటలు వేసిన సామాజిక వైతాళికుడు,అని అన్నారు.జనాభా ప్రతిపత్తిన ఉద్యోగాలు ఇవ్వాలని అప్పటి బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ భారతమ్మ నరసింహ,మాజీ ఉపసర్పంచ్ నరేష్, నాయకులు గోపాల్, సాబీర్, జంగయ్య, జ్యోతిరావు పూలే సంఘం అధ్యక్షులు యాదయ్య,రాములు,దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# పీరం చెరువు ఈద్గాలో రంజాన్ ప్రార్థనలు

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీరం చెరువు పరిధిలోని ఈద్గా వద్ద స్థానిక కార్పొరేటర్ ఆసియా ఖాజా ఆధ్వర్యంలో ప్రార్థనల లో పెద్ద ఎత్తున ముస్లిం మత పెద్దలతో కలిసి సుమారు 1300 లు వీరం చెరువు ప్రాంతం వారు, యువకులు ప్రార్థనలు చేశారు. అనంతరం మైనార్టీ నాయకుడు సయ్యద్ ఖాజా ఒకరినొకరిని ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ రజాక్, సయ్యద్ రహీముద్దీన్, సాదిక్ ఉమార్, మక్బూల్, ముహమ్మద్ అలీముద్దీన్, ఖాదర్, జిలాని మహమ్మద్ ఫైజుద్దీన్, రవుహుస్సేన్ పాల్గొన్నారు.



### సయ్యద్ ఖాజాకు డిప్యూటీ మేయర్ రంజాన్ శుభాకాంక్షలు

గురువారం రంజాన్ ను పురస్కరించుకొని డిప్యూటీ మేయర్ పి. రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్పొరేటర్లతో కలిసి మైనార్టీ నాయకులు సయ్యద్ ఖాజా కు ఆయన నివాసంలో రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఏర్పాటుచేసిన విందులో కార్పొరేటర్లు, స్థానిక



నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గోపాల్, ప్రశాంత్ నాయక్, బుర్ర భూపాల్ గౌడ్, ముద్దం రాము గౌడ్, నాయకులు ప్రేమ్ గౌడ్, సంగారెడ్డి, రాజిరెడ్డి, టింకు రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల ప్రవర్తన నియమావాళిలో భాగంగా

# నేడు 34,39,500 నగదు సీజ్





### జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

**హైదరాబాద్, ఏప్రిల్ 11, జనం సాక్షి :** లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు లో భాగంగా హైదరాబాద్ జిల్లాలో వివిధ బృందాల ద్వారా గడిచిన 24 గంటల వ్యవధిలో 34 లక్షల 39 వేల 500 రూపాయల నగదు, 56,728 రూపాయల విలువ గల ఇతర వస్తువులు, 50 లీటర్ల అక్రమ మద్యం పట్టుకొని సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు. బుధవారం ఉదయం 6 గంటల నుండి గురువారం ఉదయం 6 గంటల వరకు గడిచిన 24 గంటల వ్యవధిలో ఫ్లయింగ్ స్క్వాడ్ ద్వారా1,70,000 రూపాయలు, ఐటి ఇతర పోలీస్ అథారిటి ద్వారా 32,09,500 రూపాయలు నగదు, 56,728రూపాయలు ఇతర వస్తువులు సీజ్ చేసారు. 10 పిర్యాదులు రాగా వాటిని పరిష్కరించారు. 6 ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసారు. 3 ప్రోహిబిషన్ కేసులు నమోదు చేయగా, ముగ్గురి పై కేసులు నమోదు చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయినప్పటి నుండి ఇప్పటి వరకు 13 కోట్ల 31లక్షల 79వేల 600 రూపాయల నగదు, 1 కోటి 87 లక్షల 31వేల 436 రూపాయల విలువ గల ఇతర వస్తువులు, 19,872. 72వేల మద్యం పట్టుకొని సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ పేర్కొన్నారు. 150 ప్రోహినిషన్ కేసులు నమోదు చేయగా 144 మంది పై కేసులు నమోదు చేసినట్లు, తెలిపారు.

# జలమండలిలో ఘనంగా మహాత్ముడు పూలే జయంతి





**హైదరాబాద్, ఏప్రిల్ 11, జనం సాక్షి :**
మహాత్మ జ్యోతిరావు పూలే వంటి మహనీయులను స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నది జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారంనాడు ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో బోర్డు బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జ్యోతి రావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎండీ హాజరై.. జ్యోతి ప్రజ్వలన చేసి, పూలే చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిరావు పూలే ఆ కాలంలోనే ఎంతో కాలంగా వివక్ష, అణచివేతకు గురైన వారి అభ్యున్నతికి ఆయన తోడ్పాటును అందరించారని పేర్కొన్నారు. అంటరానితనం నిర్మూలన, వివక్షకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాటం చేశారన్నారు. అలాగే మహిళలకు, ఆడపిల్లల చదువుల కోసం జ్యోతిరావు పూలే దంపతులు విశేష కృషి చేసారని కొనియడారు.
ఈ కార్యక్రమంలో సీజీఎంలు దశరథ్ రెడ్డి, శ్రీధర్, వినోద్ భార్గవ, ప్రభు, జీఎంలు, జలమండలి ఇంజినీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్, వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ తెలంగాణ అధ్యక్షుడు రాంబాబు యాదవ్, జలమండలి బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రామరాజు, ప్రధాన కార్యదర్శి సాయికిరణ్ గౌడ్, ఇతర నాయకులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## షబ్బీర్ నివాసానికి సిఎం రేవంత్

### రంజాన్ విందు ఇచ్చిన అలీ



**హైదారాబాద్,ఏప్రిల్ 11(జనంసాక్షి) :** సీఎం రేవంత్ రెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు. గురువారం రంజాన్ సందర్భంగా హైదరాబాద్‌లో కాంగ్రెస్ నేత షబ్బీర్ అలీ నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విందు ఆరగించారు. కాగా, రంజాన్ పర్వదినం లౌకికవాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.ఈ మేరకు ఒక ప్రకటనలో ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్-ఉల్-ఫితర్ వేడుకలను కుటుంబసభ్యులు, బంధుమిత్రులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ కుటుంబ సభ్యులు సీఎం రేవంత్ కు ఘన స్వాగతం పలికారు. అక్కడ షబ్బీర్ అలీ, ఇతర ముస్లిం పెద్దలకు సీఎం పండుగ శుభాకాంక్షలు చెప్పారు సీఎం. వేడుకల్లో భాగంగా అందరితో కలిసి విందు ఆరగించారు సీఎం రేవంత్ రెడ్డి.అనంతరం సిఎంరేవంత్ రెడ్డి ఢిల్లీ బయల్దేరి వెళ్లారు. సాయంత్రం హస్తినలో కాంగ్రెస్ ముఖ్య నేతలతో భేటీకానున్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 3 ఎంపీ సీట్లలో అభ్యర్థుల ఖరారుపై ఢిల్లీ పెద్దలతో చర్చ చేయనున్నారు. మొత్తం 17 స్థానాలకు ఇప్పటివరకు 14 సీట్లలో అభ్యర్థులను ప్రకటించింది హైకమాండ్. ఇక ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్ సీట్లలో అభ్యర్థుల ఎంపికపై పార్టీ లీడర్లతో రేవంత్ చర్చిస్తారని తెలుస్తోంది.

### స్థిరమైన పాలన బిజెపికే సాధ్యం

#### జిపు యాత్ర ప్రారంభించిన కిషన్‌రెడ్డి

**హైదరాబాద్:** దేశంలో స్థిరమైన పాలన కోసం భాజపాను గెలిపించాలని కేంద్ర మంత్రి, తెలంగాణ భాజపా అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ముషీరాబాద్ నియోజకవర్గంలో ఆయన జీప్ యాత్ర నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కర్ఫ్యూలు, మతకలహాలు, అవినీతి కుంభకోణాలేనని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీల అమలు ఏమైందని ప్రశ్నించారు. కాంగ్రెస్ వస్తే.. దేశంలో మళ్లీ కుటుంబ పాలన వస్తుందన్నారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో కిషన్ రెడ్డి జీప్ యాత్ర ప్రారంభించారు. దేశంలో స్థిరమైన పాలన కోసం బిజెపిని గెలిపించాలని కిషన్ రెడ్డి ప్రజలను కోరారు. కాంగ్రెస్ వస్తే కర్ఫ్యూ, మతకలహాలు, అవినీతి కుంభకోణాలు జరుగుతాయని ఆరోపించారు. కాంగ్రెస్ గ్యారంటీల అమలు ఏమైందని ఆయన ప్రశ్నించారు.

### అణగారిన వర్గాల అభ్యున్నతి

# ప్రదాత జ్యోతి రావు పూలే

#### మహనీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు



**జవహర్ నగర్, ఏప్రిల్ 11, జనం సాక్షి :**
అణగారిన వర్గాల అభ్యున్నతి ప్రదాత జ్యోతిరావు పూలే అని చదువుతోనే పేదల జీవితాల్లో వెలుగులు నిండుతాయని, మహాత్మ జ్యోతిరావు పూలే అందరికీ ఆదర్శప్రాయుడని, యువత పూలే అడుగుజాడల్లో పయనించాలని మేయర్ శాంతి, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. గురువారం కార్పొరేషన్లోని అంబేద్కర్ చౌరస్తాలో మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మండల సురేందర్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మేయర్ శాంతి హాజరై మాట్లాడుతూ అంటరానితనం, బాల్యవివామాలకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. కుల, లింగ వివక్షకు తావులేకుండా అన్ని వర్గాలకు విద్య అందించాలని, విద్య ద్వారానే బలహీనవర్గాలు, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మేకల కావ్య, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్యాదవ్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, కొండల్ ముదిరాజ్, వెంకటేష్, పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

### ముచ్చటగా మూడవసారి మోదిని

## ప్రధానమంత్రిగా చేయడమే ప్రధాన లక్ష్యం

#### యాలాల మండల ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా



**తాండూరు ఏప్రిల్ 11(జనంసాక్షి) :**
ముచ్చటగా మూడవసారి మోదిని ప్రధానమంత్రి చేయడమే ప్రధాన లక్ష్యమని యాలాల మండల ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా పేర్కొన్నారు. గురువారంయాలాల మండలం దేవనూరు గ్రామంలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సీనియర్ నాయకులు,యాలాల మండల ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు జంగం యాదగిరి సమక్షంలో దేవనూర్ గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ ఆకుల శివ కుమార్, మాజీ సర్పంచ్ బూదప్ప ,గ్రామానికి చెందిన వివిధ పార్టీల నుండి 30 మంది వరకు కార్యకర్తలు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా పార్టీ కండువా వేసి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో విశ్వేశ్వర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. మూడోసారి మోడీని ప్రధానమంత్రిగా చేయడం కొరకు సంసిద్ధులమై ఉన్నారని వ్యక్తపరిచారు .ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు జి అరుణ్ కుమార్, కే కాశీనాథ్, మధు గౌడ్ ,బూత్ అధ్యక్షులు గోవర్ధన్ గౌడ్,నరెందర్ గౌడ్,నాయకులు శంకర్ రెడ్డి ,రాఘవేందర్ ,తదితరులు పాల్గొన్నారు.

## ట్యాపింగ్‌పై అవసరమైనప్పుడు స్పందిస్తాం: సిపి

**హైదారాబాద్, ఏప్రిల్ 11(జనంసాక్షి) :**
తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఎంతటి దుమారాన్ని రేపుతుందో అందరికీ తెలిసిందే. రాజకీయ నేతల ఫోన్‌లను ట్యాపింగ్ చేశారనే వార్త రాష్ట్ర వ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. ఈ కేసులో ఆనాటి పోలీసు ఉన్నతధికారులు అరెస్ట్ అవగా.. వారి రిమాండ్ రిపోర్ట్‌లో అనేక కీలక విషయలు వెలుగులోకి వచ్చాయి. తాజాగా ఈ వ్యవహారంపై హైదరాబాద్ సీపీ కొత్త కోట శ్రీనివాస్ రెడ్డిమొదటిసారి స్పందించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు పారదర్శకంగా విచారణ కొనసాగుతోందన్నారు. సమయం వచ్చినప్పుడు అన్ని వివరాలు వెల్లడిస్తామన్నారు. పొలిటికల్ లీడర్ల నోటీసులపై త్వరలో వెల్లడిస్తామని సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.